జగనన్న సురక్ష ద్వారా సేవలు సులభతరం

- సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు
- సచివాలయాల లో 11 ఉచితంగా సేవలు
- ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర – ఆమదాలవలస : ప్రభుత్వం చేపట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం సత్ఫలితాలను ఇచ్చిందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. 1902 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కాల్ చేసిన పలువురు ప్రజానీకం తమ సమస్యలపై సీఎంకు నివేదించారన్నారు. ఎక్కువ భాగం ఫిర్యాదుల్లో ప్రభుత్వ సేవలు మరింత విరివిగా అందివ్వాలని కోరడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నెలరోజులపాటు నిర్వ హించేందుకు నిర్ణయించిందన్నారు. ఆమదాలవలస నియోజకవర్గం లో ఈనెల 23వ తేదీ నుండి వచ్చేనెల 23వ తేదీ వరకు ప్రతి గ్రామంలో నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు స్పీకర్ తమ్మినేని వెల్లడించారు. గురువారం పట్టణంలో గల కల్యాణ మండపంలో ఆముదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ మండలాలు, ఆమదాలవలస మున్సిపాలిటీ సంబంధించిన అధికారులతో, పార్టీ కేడర్ తో స్పీకర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని ఏపీ సర్కార్ నిర్ణయించింద న్నారు. ఈ శిబిరాల్లో 11 సేవలకు సంబంధించిన సర్టిఫికెట్లు ఉచితంగా అందించనున్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 11 రకాల సేవనలను ప్రతి ఒక్కరికి ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించిన దరిమిలా అధికారులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో అన్ని గ్రామ, వార్డు సచివాలయా ల్లో జులై 1వ తేదీ నుంచి 11 సర్టిఫికెట్లు ముంజూరుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ శిబిరాల్లో ఎటువంటి ఫీజు వసూలు చేయకుండానే 11 రకాల సేవలు, సర్టిఫికెట్లు జారీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించాలని సీఎం జగన్ నిర్ణయించా రన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 24 నుంచి వాలంటీర్లు, సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. ఇంటింటికీ సచివాలయ సిబ్బంది వెళ్లి ఎలాంటి సమస్యలు పరిష్కారం అవుతాయి,ఏ సర్టిఫికెట్లు ఇస్తారు, ఇతర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, ఎంపీ డీవోలు రవి, మోహన్, వాసుదేవరావు తాహ సిల్దారులు గణపతి, రమేష్, రమణారావు మరియు సహాయక సిబ్బంది రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, జడ్పీటీసీలు బెండి గోవింద రావు, మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, పిఎసిఎస్ అధ్య క్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు డీసీఎంఎస్ డైరెక్టర్లు బొడ్డేపల్లి నారాయణరావు, జల్లు బలరాం నాయుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, వైస్ ఫ్లోర్ లీడర్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు, బోర చిన్నమ నాయుడు, దుంపల శ్యామలరావు సచివాలయాల కోఆర్డినేటర్లు రవికాంత్, బొడ్డేపల్లి నిరంజన్ మరియు వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయం కోసం శ్రమించండి

విశాలాంధ్ర – శ్రీకాకుళం రూరల్ : విద్యార్థులు విజయం కోసం తపించి శ్రమించాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఎక్సక్యూటివ్ ఇంజనీర్ సుగుణాకర రావు అన్నారు. గాయత్రి కాలేజీ అఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాలలో సక్సెస్ మేనేజ్ మెంట్ పై విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు నిరంతరం తపస్సు గా విద్యను అభ్యశించాలని, కలాం వంటి వారి స్ఫూర్తి తో ముందుకు వెళ్లాలన్నారు అనంతరం ఆయనను కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ మాజీ డీజీఎం దుంగ రమణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మార్థండా కృష్ణ, రాజ కుమార్, కే.వి.వి. సత్యనారాయణ, అరుణ, రేవతి, సునీత పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర – కవిటి : మండలంలోని రాజపురం పంచాయతీ పరిధిలో రోహన్ గురుస్వామి జన్మదినం సందర్భంగా 50 నిరుపేద కుటుం బాలకు నిత్యవసర వస్తువులు, చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సరకులను రోహన్ గురుస్వామి ఆర్థిక సహకారంతో అంద జేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్,బొర్రా రమేష్, బొర్ర నరసింహమూర్తి, పూడి సంతోష్, ఎన్ని రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

విశాలాంధ్ర – అరసవల్లి : విద్యార్థులు క్రమ శిక్షణతో మెలిగి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. తోట పాలెంలోని ఎంపియుపీ పాఠశాలలో గురువారం సరస్వతిదేవి విగ్రహ ఏర్పాటు ఆయన భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలని, అనవసర విషయాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు చేకూర్చాలని పేర్కొన్నారు. ఏనాడు విద్యకు పేదరికం అడ్డు కాదని ఏకాగ్రతతో ఆసక్తి కనబరిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు పొన్నాడ వెంకట నాగేంద్ర మాట్లాడుతూ సూర శ్రీనివాసరావు ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలల అభివృద్ధికి సహకారం అందజేస్తున్నారని తెలిపారు. తమ పాఠశాలలో కూడా విగ్రహ ఏర్పాటు తోడ్పాటు నందించడం అభినంది ంచదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దిమిలి కిడ్ని సమస్యలు పై దృష్టి సారించండి

విశాలాంధ్ర – కొత్తూరు : మండలం దిమిలి గ్రామంలో కిడ్నీ సంబంధిత వ్యాధితో పలువురు బాధపడుతున్న సమస్య ను మండల వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు గురువారం శ్రీకాకుళం వెళ్లి జిల్లా వైద్యసరోగ్య శాఖ కు చెందిన డిసిహెఓ భాస్కరరావు కు నేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు తక్షణమే నెఫ్రాలజిస్టు లను దిమిలి గ్రామం పంపించి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని కిడ్నీ పరీక్షలు నిర్వహించాలని ఈ వినతిపత్రంలో కోరినట్లు ఇక్కడ మీడియా కు లోతుగెడ్డ తెలిపారు ఇప్పటికే కిడ్నీ వ్యాధి అని గుర్తించిన 12 మంది రోగుల వివరాలు ను ఈ వినతిపత్రం లో పొంపుపరిచినట్లు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తెలిపారు. వైద్యశాఖాధికారి ని కలిసి న వారిలో దిమిలి మాజీ ఎంపీటీసీ ధారపు రామకృష్ణ ,మరో మాజీ ఎంపీటీసీ కొయిలపు సంజీవు రావులున్నారు

ఆదర్శ పాఠశాలలో మిగులు సీట్లు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర – పాతపట్నం : ఏపీ సెకండరీ ఎడ్యుకేషన్ సొసైటీ మోడల్ స్కూల్ 2023–2024 విద్యా సంవ త్సరానికి పాతపట్నం మండలం లోని మోడల్ స్కూల్ లో 7, 8, 9 తరగతులలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26/6/2023 లోపు పాఠశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు సమర్పించిన తరువాత పరీక్ష తేదీ ప్రకటించి ఫలితాలు ఆధారంగా మిగులు సీట్లు భర్తీ చేయబడునని తెలిపారు. పరీక్ష విధానం, బోధన ఈ పాఠశాలలో పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలో ఉంటుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

డిగ్రీ ఆనర్స్‌పై ఆదిత్య డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర – గార/శ్రీకాకుళం : జాతీయ విద్యా విధానంలో భాగంగా 2020 విద్యా సంవత్సరం ప్రకారం డిగ్రీ కోర్సులలో ప్రవేశపెడుతున్న డిగ్రీ ఆనర్స్,సింగిల్ మేజర్ సబ్జెక్ట్ పై విద్యార్థులకు, తల్లిదండ్రులకు పూర్తిస్థాయి అవగాహణ కోసం శుక్రవారం ఆదిత్య కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ వి వేణుగోపాల్ తెలిపారు. ఈ మేరకు గురువారం కళాశాల నుంచి ఒక ప్రకటనను విడుదల చేశారు. ఏపీఎస్సిహెచ్ఇ ఆదేశాల ప్రకారం, ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి సహకారంతో, శ్రీకాకుళం నగరంలోని కాంప్లెక్స్ వద్ద ఆర్ట్స్ కళాశాల దరిలోని ఏ కోడ్ క్యాంపస్ అయిన కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయునున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొని, నాలుగు లేదా మూడు సంవత్సరాల డిగ్రీ గురించి తెలుసుకొని పూర్తి స్థాయి అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు. సింగిల్, మేజర్, మైనర్ సబ్జెక్టుల ఎంపిక అవగాహనే కాకుండా స్కిల్ డెవలప్మెంట్, మల్టీ డిసిప్లినరీ వంటి పలు కోర్సుల పట్ల పట్టు సాధించవచ్చునని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ప్రతీ ఇంటర్మీ డియట్ పూర్తి చేసిన విద్యార్థికి పై చదువుల పట్ల అవగాహనను అందిపుచ్చుకోవచ్చు నన్నారు. ప్రతి విద్యార్థికి కూడా వారి యొక్క ఉజ్వల భవిష్యత్తుకు ఈ అవగాహన సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందనీ, ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థుల తల్లిదండ్రులు తప్పని సరిగా ఈ అవగాహన సదస్సునకు హజరుకావలసినదిగా ప్రకటన ద్వారా తెలియజేసారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 7997036663, 7997036664లకు సంప్రదించవచ్చునన్నారు.

నీట్‌లో 274వ ర్యాంక్ సాధించిన యాబాజీ జాహ్నవిని సత్కరించిన సిరిపురం

విశాలాంధ్ర – పాతపట్నం : మండలం కేంద్రంలో స్థానిక పాతపట్నం మండలం గణేష్ నగర్ వీధికి చెందిన యాబాజీ శాంతిరాజు, రమాలత శ్రీవిద్యానికేతన్ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, కరస్పాండెంట్లుగా వ్యవహరిస్తున్నారు. వీరి కుమార్తె యాబాజీ జాహ్నవి విద్యార్థిని ఇటీవల విడుదలైన నీట్ 2023 ఆలిండియా ఫలితాల్లో 274వ ర్యాంకు సాధించింది. ఆమెను పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు దుశ్శాలువతో సత్కరించి మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. వెనుకబడిన మన శ్రీకాకుళం జిల్లా ప్రాంతానికి ఘనఖ్యాతిని గుర్తింపును తీసుకువచ్చావని ఆమెను కొనియాడారు. జాహ్నవి ఇంకా ఎన్నో ర్యాంకులు సాధించుకొని ఉన్నత స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని ఆకాంక్షిస్తున్నా మన్నారు. ఆయనతో పాటు మోడల్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ కొండాల చక్రవతి, నల్ల కుమార స్వామి హై స్కూల్ హెచ్ఎం, డొక్కధనుంజయ స్కూల్ అసిస్టెంట్ టీచర్,మామిడి కృష్ణమూర్తి రిటైర్డ్ టీచర్, కే.గోపాలరావు టీచర్,ఏం జగదీశ్వర రావు ఉపాధ్యాయులు మరియు సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, మిత్రబృంద సభ్యులు ఉన్నారు.

జగన్మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం : పేరాడ తిలక్

విశాలాంధ్ర – నందిగాం : జగన్మోహన్ రెడ్డి పాలన లోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని రాష్ట్ర కళింగ కార్పొ రేషన్ చైర్మన్ పేరాడ తిలక్ గురువారం నందిగాం పంచాయతీ, పెంటూరు గ్రామంలో పైపు కల్వర్ట్ నిర్మాణానికి విచ్చేసి మాట్లా దారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తితో కలిసి తిలక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ అన్ని రంగాలతో పాటు సాగునీరు రైతు సంక్షేమంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలు సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రికే ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివప్రసాద్, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణ రావు, స్థానిక సర్పంచ్ జద్యాడ జయరాం, ఎంపీటీసీ ప్రతినిధి హంబోదు విష్ణు, చిన్ని జోగారావు యాదవ్, వైస్ ఎంపీపీ ప్రతినిధి కుర్మారావు పాల్గొన్నారు.

రూ. 16 కోట్లుతో 'నాడు - నేడు' పనులు

విశాలాంధ్ర – పలాస : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి కోసం గత ఏడాది రూ. 16 కోట్లు వ్యయంతో పనులు జరుగుతున్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని పలాస మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ శ్రీనివాసరావు నాడు నేడు అధికారులను సూచించారు. పలాస సమీకృత విద్యావనరుల కేంద్రంలో గురువారం సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు మొదటి విడత రూ. 8 కోట్లుతో 23 పాఠశాలలు, రెండో విడత 16 కోట్లు వ్యయంతో 47 పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలలో పనులు చేపట్టేందుకు ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. అందులో భాగంగా పనులను త్వరగా పూర్తి చేసి పాఠశాలలో తరగతుల నిర్వహణకు త్వరగా అందించాలన్నారు. మొదటి దశలో ఇంకా ఏమైనా పనులు పెండింగులో ఉంటే మరుగుదొడ్లు, బెంచీలు, తాగునీరు, వంటశాలలు అవసరమైతే వాటిని నాడు నేడు ఫేజ్-2ఎ నిధులతో పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అందుకు ప్రతీ పాఠశాలను సందర్శించి పాఠశాల అవసరాల వివరాలను తమ కార్యాలయానికి త్వరగా అందజేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు సూచించారు. సమావేశంలో నాడు నేడు ఎఈ ఆర్ రాజేంద్ర రెడ్డి, సచివాలయం ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం సార్ మేలు మరువలేనిది

కృతజ్ఞత సభకు ఆహ్వానం పలికిన కాంట్రాక్టు ఉద్యోగులు

విశాలాంధ్ర – కవిటి : సీఎం సార్ మేలు మరువలేనిదని కాంట్రాక్టు ఉద్యోగులు జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ వద్ద ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం మండలం లోని బల్లి పుట్టుగ జడ్పీ చైర్పర్సన్ విజయ సాయిరాజ్ నివాసం వద్ద ఇచ్ఛాపురం నియోజక వర్గంలోని కాంట్రాక్టు ఉద్యోగులు విజయ సాయి రాజ్‌కు మర్యాద పూర్వకంగా కలిశారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు నిర్ణయం తీసుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉన్నామని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కాంట్రాక్టు ఉద్యోగులు జడ్పీ చైర్పర్సన్ పిరియా విజియ సాయిరాజ్‌కు పుష్పగుచ్చం అందజేసి శాలువా తో ఘనంగా సత్కరించారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీ కరిస్తున్నట్లు ప్రకటన చేసిన విషయం విదితమేనని 2014 జూన్ 2వ తేదీ నాటికి ఐదేళ్ల సర్వీసు పూర్తి ఒప్పంద ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ప్రభుత్వం తెలియజేసినట్లు ఆమె తెలియజేశారు. అనంతరం ముఖ్యమంత్రికి జిల్లా నాయ కత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ థాంక్యూ సీఎం సర్ పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమానికి హాజరవ్వాలని ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో కవిటి మేజర్ పంచాయతి సర్పంచ్ పూడి లక్ష్మన్ రావు, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్యా, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘ నేతలు, కాంట్రాక్ట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పేషంట్లకు మెరుగైన వైద్యం అందించాలి

- పేషేంట్ల వివరాలు ఎప్పటికపుడు నమోదు చేయాలి
- డిఎంహెచ్ఓ డా.బి.మీనాక్షి

విశాలాంధ్ర – శ్రీకాకుళం : రాష్ట్ర ప్రభుత్వం నోటిపై చేసిన వ్యాధులతో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో చేరిన పేషంట్లకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.మీనాక్షి వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం బగ్గు సరోజిని దేవి, గొలివి, సింధూర ఆసుపత్రులను వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మలేరియా, డెంగీ, టి.బి, టైఫాయిడ్, చికెన్ గున్యా, రేబిస్ తదితర వ్యాధులను రాష్ట్ర ప్రభుత్వం నోటిఫైడ్ వ్యాధులుగా గుర్తించిందన్నారు. ఈ వ్యాధులకు సంబంధించిన రోగుల వివరాలను ప్రతి రోజు సంబంధిత రిజిష్టర్ నందు, ఆన్ లైన్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. అలా చేయని ఆసుపత్రులపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. రోగులు చేరిన నాటి నుండి వారికి మెరుగైన వైద్యాన్ని అందించి, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఇంటికి పంపాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని పేర్కొన్నారు. అలాగే రోగుల వివరాలను తమ కార్యాలయానికి ప్రతి నెల తప్పనిసరిగా నివేదికలను అందించాలని అన్నారు. ఈ ఆకస్మిక పర్యటనలో జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, డా. బగ్గు శ్రీనివాసరావు, గొలివి వైద్యులు డా.కె.సి.చంద్ర నాయక్, సింధూర వైద్యులు డా.వి.బి.కామేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగరంలో కాలువ వ్యవస్థను పటిష్టపరచాలి

సీపీఐ టౌన్ సెక్రటరీ డోల శంకర్

విశాలాంధ్ర – గార : నగరంలో కాలువ వ్యవస్థ అధ్వాన్నంగా ఉన్నా యని, కాలువలోని పూడికల తీసే క్రమంలో నగర పాలక సిబ్బంది అలసత్వం వహి స్తుందని సీపీఐ పార్టీ శ్రీకాకుళం టౌన్ సెక్రటరీ డోల శంకరరావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన నగరంలోని దాసరి నాగ భూషణ్ క్రాంతి భవన్ నుంచి గురువారం ఒక ప్రకటనను విడుదల చేశారు. నగర పాలక సంస్థగా శ్రీకాకుళం మారినప్పటికీ ఇంకా కొన్ని సమస్యల రూపంలో బాలారిష్టాలు తప్పడం లేదని అన్నారు. కనీసం ప్రధాన కాలువలోని పూడికలు తీయక పోవడంతో పాటు, నిర్మాణ అనంతరం ఇటువంటి పలకలు నిర్మించక పోవడం శోచనీయ మన్నారు. రానున్న వర్షాకాలంలో నగరం లోని పలు ప్రాంతాలు ముంపుకి గురవ డానికి ప్రధాన కారణం అధ్వాన్నంగా ఉన్న కాలువ వ్యవస్థలే కారణమని అన్నారు. నగర శివారుల్లో ఉన్న కొన్ని ప్రాంతాల్లో అయితే పూర్తిగా కాలువ నిర్మాణాలే లేవని, దీంతో నివాస ప్రాంతాల వారు ఉపయోగించే మురికి నిరంత రహదారులపైనే ప్రవహించి, ద్విచక్ర వాహనదారుల ప్రమాదానికి కారణం అవుతున్నాయని ఆరోపించారు. జిల్లా నాయకులు, అధికారులు సమన్వయంతో నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న వాడుక నీటి కాలువ వ్యవస్థను పటిష్ట పరచాలని ప్రకటనలో కోరారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

విశాలాంధ్ర – ఇచ్ఛాపురం : ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డుపై పడిపోయిన ఘటనలో పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థి మృత్యువాత పడ్డాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు కవిటి మండలం దుర్గ పుట్టుగ గ్రామానికి చెందిన దురగాని విశ్వనాథం, అదే గ్రామానికి చెందిన 10 వ తరగతి విద్యార్థి పంది సూర్య ఇద్దరు కలిసి హీరో హోండా గ్లామర్ బైక్ పై సొంత పని నిమిత్తం ఇచ్ఛాపురం వచ్చి తిరిగి వెళ్తుండగా ఈదుపురం బ్రిడ్జి దగ్గర్లో బైక్ అదుపు తప్పి రోడ్డు పై పడిపోయింది. విశ్వనాథం వేగంగా వాహనం నడవడంతో వాహనం అదుపు తప్పిపోగా వెనుక కూర్చున్న పంది సూర్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చి ప్రాథమికి చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెర్హంపురం ఎం.కె.సి.జికి తరలించగా చికిత్స పొందుతు బుధవారం రాత్రి సుమారు 11 గంటలకు చని పోయాడు. మృతుని పెద్దమ్మ దుర్గాసి రుద్రాక్ష పిర్యాదు మేరకు రూరల్ పోలీస్‌లు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రమేష్ తెలిపారు.

అధినాతన సాఫ్ట్వేర్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర – ఎచ్చెర్ల : సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా అధునాతన సాఫ్ట్వేర్ పై అవగాహన పెంపొందించు కోవాలని ట్రిపుల్ ఐటి శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వర్ రావు అన్నారు. అధ్యాపకులకు విద్యార్థులకు ఎన్సీఎస్ అనే సాఫ్ట్వేర్ పై రెండు రోజులపాటు నిర్వహించే ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సాఫ్ట్వేర్ పై పరిజ్ఞానం వల్ల ఇంజనీరింగ్ చివరి సంవత్సరంలో విద్యార్థులు చేసే పరిశోధన ప్రాజెక్టులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. పరిపాలనాధికారి ముని రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలో దిశగా ఆలోచించని దోహదపడుతుందన్నారు. అకడమిక్ డీన్ కె.మోహనకృష్ణ చౌదరి మాట్లాడుతూ ఈ సాఫ్ట్వేర్లు ఉండే హెచ్ ఎఫ్ సిసిఎఫ్‌డి తదితర సాఫ్ట్వేర్లపై పరిజ్ఞానం పొందేలా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి ప్రొఫెసర్ ఎల్డీ సుధాకర్ బాబు, స్టూడెంట్ అఫైర్స్ డీన్‌జి రవి, కెడ్ఫెం కప్రికాట్ సంస్థ ప్రతినిధులు వెంకటకృష్ణ, శ్రావణ్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సిహెచ్ ప్రకాష్, విభాగాధిపతి తిరుపతమ్మ, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

బోరుభద్ర గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్

విశాలాంధ్ర – పాతపట్నం : మండలం బోరుభద్ర సచివాలయ పరిధిలో గల బూరగాం గ్రామపంచాయతీలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బైదలాపురం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ ఐ శ్రీధర్ రోగులకు పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం గ్రామాల్లో జ్వరాల బారిన పడుతున్న రోగులు అధికమవుతున్న తరుణంలో జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా దోమల నివారణ పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. దోమలు ప్రబలుతున్న ప్రదేశాలు గూర్చి ప్రజలకు తెలియజేశారు. నీటి నిలువలు గల ప్రాంతంలో దోమలు వృద్ధి చెందుతాయని ప్రజలకు తెలియజేస్తూ నీటి నిలవాలు గ్రామస్తులుచే తొలగించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు నగదు పురస్కారం

విశాలాంధ్ర – కవిటి : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1979–80 సంవత్సరంలో 10వ తరగతి చదివిన బ్యాచ్ విద్యా ర్థులు ఇటీవల పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులు గుడియా హేమలత, పిల్లి భార్గవి, వజ్జ స్వప్నిక ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల విద్యార్థులకు 5వేల రూపాయలు,3 వేల రూపాయలు,2 వేల రూపాయలు చొప్పున నగదు,ప్రశంసాపత్రాలు ఎంఈవో ధనుంజయ మజ్జి, సర్పంచి లక్ష్మణరావు, మండల కో ఆప్షన్ సభ్యులు,ఉషోదయ యువజన సంఘ అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్ చేతుల మీదుగా అందజేశారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 2023–24 విద్యా సంవత్సరంలో కూడా 10వ తరగతిలో ప్రతిభ చూపించిన విద్యార్థులకు ప్రోత్సకాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయ సిబ్బంది, ఎంపీటీసీ సభ్యులు పూడి నీలాచలం, మాజీ సర్పంచులు ఏ మధు,బి వెంకటేశ్వర రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పులకల శ్రీరాములు, పిసీ చైర్మన్ మొగిలిపూరి కృష్ణా రావు, ఎం.నాగేశ్వర రావు, ఆరింగి రాజు, 1979–80 పూర్వ విద్యార్థులు కే.చంద్రశేఖర్, టి.రామారావు, జేవీ రమణ, తమరాల సత్యనారాయణ, పి.జగదీష్, పి.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర – జలుమూరు : ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉండి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని ఎంపీడీవో అప్పా రావు గ్రామ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులతో సమావేశం అయ్యారు. స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై పలు సూచనలు చేశారు.

భారీ స్థాయిలో గంజాయి, నల్లమందు స్వాధీనం

నిందితులపై కఠిన చర్యలు

మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని ఎస్పి జి.ఆర్.రాధిక హితవు

విశాలాంధ్ర – సోంపేట : కాశీబుగ్గ పోలీస్ సబ్ డివిజన్‌పరిధిలో ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పురుషోత్త పురం చెక్‌గేట్ పరిసరాల్లో తనిఖీలు నిర్వహించిన సందర్భంలో అక్కడ దుఖాణాల్లో జరిపిన సోదాల్లో భారీస్థాయిలో గంజాయి, నల్లమందు పట్టుబడినట్లు జిల్లా ఎస్‌పి జి.ఆర్.రాధిక వెల్లడించారు. పోలీసు, ఎస్ఇబి అధికారులు, సిబ్బంది నిర్వహించిన జాయింట్ ఆపరేషన్‌లో 101 కిలోల గంజాయి, ఒక కిలో నల్లమందు స్వాధీనం చేసుకున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ మేరకు కాశీబుగ్గ డిఎస్పీ జి.నాగేశ్వర్‌రెడ్డి, ఎడిషనల్ ఎస్‌పి (ఎస్ఇబి) విజయ్ మణికంఠలతో కలిసి గురువారం సోంపేట పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆమె మాట్లాడారు. ఒరిస్సా ప్రాంతానికి కొంత మంది అక్రమ వ్యాపారులు పురుషోత్తపురం చెక్‌పోస్టు సమీపంలో గల చిల్లర వ్యాపారులతో చేతులు కలిపి వారిని పురమాయిస్తూ అక్కడ ప్రతినిత్యం ఆగే లారీలు, ఇతరత్రా వాహనాలకు చెందిన సిబ్బందికి చిల్లరగా విక్రయించేందుకు ఇదే ప్రాంతంలో గల చిల్లర వర్తకుల వారి ఇళ్లల్లో గంజాయి, నల్లమందులను నిల్వ చేసినట్లు వెల్లడించారు. పురుషోత్తపురం వేదికగా ఎంతో కాలంగా జరుగుతున్న ఇటువంటి అక్రమ వ్యవహారాలపై పోలీస్ యంత్రాంగంతో పాటు సెబ్ అధికారులు ప్రత్యేక నిఘా వేయడం, అనేకమార్లు దాడులు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. గడచిన ఐదేళ్లలో 2019 నుంచి జిల్లాలో ఇటువంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, వ్యాపారంపై ప్రత్యేక నిఘా వేయడం ద్వారా 77 కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. 232 మంది నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని, 11885 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని కోర్టు ఆదేశాల మేరకు దాన్ని నాశనం చేయడం జరిగిందని వివరించారు.

విస్తృత అవగాహన : గంజాయి, నల్లమందు, ఇతరత్రా మత్తు పదార్థాల వాడకం వల్ల జీవితాలు చాలా ప్రమాదస్థాయికి చేరుకుంటాయని ఎస్‌పి రాధిక పేర్కొన్నారు. అటువంటి ప్రమాదకర జీవితాల నుంచి విముక్తి పొంది ఆరోగ్యవంతమైన సమాజనిర్మాణానికి ముఖ్యంగా యువత మత్తు పదార్థాల వాడకానికి దూరంగా ఉండాలని కోరారే. దీనిపై పోలీస్ శాఖ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలు, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అనేక చోట్ల విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీటి జోలికి వెళ్లే వ్యక్తులు క్రమేణా అలవాటుపడి అనారోగ్యం పాలైబంగారు భవిష్యత్తును ఛిద్రం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తరచూ విస్తృత స్థాయిలో సోదాలు నిర్వహించడం, నిందితులపై కేసులు పెట్టడం, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతున్నప్పటికి ఇంకా ఇటువంటి అక్రమ మత్తుపదార్థాల రవాణా మరియు విక్రయాలు కొనసాగడం దురదృష్టకరమని అన్నారు. పురుషోత్తపురంలో పట్టుబడ్డ కేసుకు సంబంధించి నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోంపేట, ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

నందిగాం అపారిశుద్ధ్యానికి గ్రామ సచివాలయం సాక్ష్యం

విశాలాంధ్ర - నందిగాం : గ్రామ సచివాలయం ఎదురుగానే అపారిశుద్ధ్య తాండ విస్తుంటే పట్టించుకోని దుస్థితి నెలకొంది. మండల కేంద్రంలోనే పరిస్థితి ఇలా ఉంటే మారుమూల గ్రామంలో పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కార్యాలయం ఎదురుగా ఉన్న పరిస్థితిని చక్కదిద్దనప్పుడు గ్రామాల్లో ఉన్న పరిస్థితిని ఎలా పట్టించుకుంటారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి డ్రైనేజీని నిర్మించి మురికి నీరును తొలగిస్తారని గ్రామస్తులు కోరుతున్నారు. జగన్మోహన్ రెడ్డి గ్రామాన్ని చక్కనైన అభివృద్ధి చేస్తానని సచివాలయ సిబ్బందిని తీసుకొస్తే ఇలా సచివాలయ సిబ్బంది జగనన్న ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని, సిబ్బంది సచివాలయం ఎదురుగానే ఇలా ఉంటే అధికారులు ఏం చేస్తున్నారని గ్రామస్తులు నిలదీస్తున్నారు. దీన్ని పట్టించుకునే నాధుడే లేడా అని ప్రశ్నిస్తున్నారు.

నిరుపేదలకు ఇంటి వద్దకే భోజనం

విశాలాంధ్ర - పలాస : నిరుపేదలకు లయన్స్ క్లబ్ అండగా ఉంటుందని, కదలలేని వృద్ధులకు ఇంటి వద్దకే అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని పలాస కాశీబుగ్గ లైన్స్ క్లబ్ అధ్యక్షులు నెమలిపురి రామారావు, కార్యదర్శి తమ్మినేని మాధవరావు అన్నారు. పలాస లైన్స్ క్లబ్ కార్యాలయంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలాస శ్రీ సత్యసాయి సేవా సమితి లోని నిరుపేదలకు గురువారం లయన్స్ క్లబ్ సభ్యులు హనుమంతు యెండు దొర కుమారుడు శ్రీవత్సవదొర పుట్టిన రోజు సందర్భంగా క్యారేజ్ లతో భోజనం అందించారు. కార్యక్రమంలో కోశాధికారి వీరఘట్టం వెంకటరావు,. రోణంకి హేమాచలం, ఎల్ కొండలరావు, సమితి కార్యదర్శి మద్ది కొండలరావు, సమితి సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో గ్రామాలు భ్రష్టుపట్టాయి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాలు బ్రస్టుపట్టాయి రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం సాయంత్రం మండలం కోట బొమ్మాళి పంచాయతీ మంచాలపేట గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో ప్రజలను కలిసి పరిస్థితులను, సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామాల్లో సమస్యలను అచ్చె న్నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటికి కొళాయి పేరుతో మీ కాలంలో వేసిన సిమ్మెంట్ రోడ్లను తవ్వేసి వాటిని పూర్చకుండా వదిలేవారని, అటు తాగునీరు లేదు, ఇటు రోడ్డు మర్మత్తులు చేపట్టలేదని మెరపెట్టుకున్నారు. వీటితో పాటు మరిన్ని సమస్యలను అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్ళగా త్వరలో గ్రామాలకు మంచి రోజులు రాబోతున్నాయని, పూర్వవైభవం తీసుకువస్తానని ఆయన హమీ ఇచ్చారు. ప్రజలకు వైసీపీ ఓటు వేసి తీవ్రంగా మోసపోయారని రాష్ట్రంలో ప్రజలు ఇప్పటికైన చైతన్యవంతులై ఈ ప్రభుత్వాన్ని తుంగలో తొక్కాలని పిలుపు నిచ్చారు. అయితే ప్రతీ కార్యకర్త ఒక సంకల్పంతో పనిచేసి టీడీపీని బలపర్చాలని అచ్చె న్నాయుడు హితవు పలికారు. ఈ కార్య క్రమంలో స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, వెలమల విజయలక్ష్మి, దేశం నేతలు వెలమల కామేశ్వరావు, నంబాళ శ్రీనివాస్, గొండు లక్ష్మణ రావు, కోరాడ గోవిందరావు, పూజారి శైలజ, పట్ట సింహాచలం, హనుమంతు అప్పలరాజు, రెడ్డి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీల అనంతర సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర - పొందూరు : జూన్ రెండో వారంలో జరిగిన ఉపాధ్యాయుల బదిలీల అనంతరం ఏర్పడిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొమ్ము అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి పేడాడ క్రిష్ణారావు, జిల్లా కార్యదర్శి పూజారి హరిప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు. రీ అపోర్షన్ ట్రాన్స్‌ఫర్ జీ.ఓ 117 ప్రాప్తికి డి.టి.ఏ రాష్ట్ర ఖజానా శాఖ పాలనా అనుమతి ఉండాలని, సి.ఎస్.ఇ నుంచి ఇంత వరకు ప్రపొజల్ పంపనందున సుమారు 30,000 మంది ఉపాధ్యాయుల జీతాలు పెట్టుకోవడానికి సి.ఎఫ్.ఎం.ఎస్.లో ఆటంకాలు ఎదురవు తున్నాయని వారు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో అయితే సుమారు 1500 మంది వరకు ఈ నెల జీతాలు అందని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ పోస్టుల రేషనలైజేషన్‌లో పోయిన ఖాళీలను విద్యాశాఖ వెబ్ ఆప్షన్ లలో ఖాళీగా ఉన్నట్లు చూపడంతో కొంత మంది ఉపాధ్యాయులు వెబ్ కౌన్సెలింగ్ ద్వారా జాయిన్ అయ్యారని తీరాచూస్తే అక్కడికి బదిలీ కాబడిన ఉపాధ్యాయుల పరిస్థితి గందర గోళంగా మారిందని విమర్శించారు. ఉదాహరణకు పొందూరు మండలం తాడివలస ఉన్నత పాఠశాల నుంచి సంతకవిటి మండలం జడ్.పి.హెచ్.ఎస్, సిరిపురం పాఠశాలకు బదిలీ అయిన పైడి సరస్వతి ఎస్.ఏ (సాంఘిక శాస్త్రం) జాయిన్ అయిన తర్వాత అక్కడ సాంఘికశాస్త్రం పోస్టు లేదని అధికారులు తెలియజేయడంతో ఏమిచేయాలో తోచని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. అలాగే ఆమదాలవలస మండలం ఎం.పి.యు.పి స్కూలు చీమల వలస లో రెండు ఎస్.జి.టి పోస్టులు, జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో హైస్కూల్ హెచ్.ఎం. పోస్టులు 24 వరకు జీఓ నెంబరు 117 ప్రాప్తికి పోయాయని వీరికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేని కారణంగా సుమారు 250 మంది ఉపాధ్యాయులకు జీతాలు పెట్టుకునే అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. ఈసమస్యలపై డిఇఓ కి వ్రాత పూర్వకంగా వివరించామని, విద్యా శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఈ సమస్యల న్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈనెల 25న విద్యుత్ సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర - గార : ఈనెల 25వ తారీఖున విద్యుత్ సమస్యలపై నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన గురువారం శ్రీకాకుళం నగరంలోని దాసరి నాగభూషణ్ క్రాంతి భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ ట్రూఅప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు ఎత్తివేయాలని, ప్రీపెయిడ్ స్మార్ట్మీటర్ల ఏర్పాటు ఉపసంహరించు కోవాలని, ప్రత్యేకించి అదాని, షిర్డీసాయి కంపెనీలతో జరిగిన విద్యుత్ ఒప్పందాలపై పునఃపరిశీలన జరగాలన్న కీలక అంశాల పై కేంద్ర, రాష్ట్ర పార్టీలు మినహా మిగతా అన్ని పార్టీలవారితో చర్చించనున్నట్లు శ్రీరామ్మూర్తి ప్రకటనలో ద్వారా వివరించారు. రాజస్థాన్, చండీఘర్ వంటి రాష్ట్రాల్లో రూ. 7,100, రూ. 7,900 లకే స్మార్ట్ మీటర్లు లభిస్తున్న ప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం ఒక్కో స్మార్ట్ మీటరుకు రూ. 36,970 చొప్పున్న చెల్లిస్తున్నారన్నటు వంటి పలు అంశాల పై సమావేశంలో మాట్లాడనున్నట్లు తెలిపారు. రాష్ట్ర సిపిఐ పార్టీ పిలుపులో భాగంగా ఈ నెల 25వ తారీఖున అన్ని పార్టీల సమన్వయంతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు శ్రీరామ్మూర్తి ప్రకటనలో తెలిపారు.

సత్తా చాటిన కొత్తపల్లి విద్యార్థులు

విశాలాంధ్ర - మందస : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో మండల స్థాయిలో జరిగిన ఫైనాన్సిల్ లిటరసీ పరీక్షలో కొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు జీవన్ సింగ్ ఠాకూర్(10 వ తరగతి) మరియ పైల.కీర్తన (9వ తరగతి బృందం ప్రధమ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ రోజు కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో స్థానిక సర్పంచ్ శ్రీమతి సేనాపతి దివ్యామురళి గారి ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేసి వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థులు కూడా రాణించాలని తెలిపారు. అదే విధంగా పాఠశాల స్థాయిలో జగనన్న ఆణిముత్యాలుకి ఎంపికైన విద్యార్థులకి కూడా ప్రశంసా పత్రాలు, మెడల్స్ మరియు నగదును అందజేశారు. స్థానిక ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సవర. గణేశ్వర రావు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు సేనాపతి. ఈశ్వర రావు, పీయంసీ చైర్పర్సన్ తెప్ప. జ్యోతి మరియు ఉపాధ్యాయులు గవ్వ. భీమారావు,పి.లక్ష్మణ రావు,యస్ కిరణ్ కుమార్, యస్ అబ్రహం, పి.రాంబాబు మరియు యం. చిత్రసేను తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ నెలా డ్వాక్రా సంఘాలతో సమావేశం నిర్వహించాలి

విశాలాంధ్ర - పలాస : గ్రామాలలో పంచాయతీ వివో పరిధిలో ప్రతి నెల డ్వాక్రా సంఘాలతో సమావేశం నిర్వహించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించాలని పలాస వెలుగు ఏపిఎం మల్లేశ్వరరావు వెలుగు అధికారులకు సూచించారు. పలాస స్త్రీ నిధి భవనంలో వెలుగు సీసీలు సిఎఫ్ లతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాల మంజూరు చేయడంతో పాటు స్త్రీ నిధి, సిఎఫ్ఎంఎస్ రుణాలు అందేలా చూడాలన్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో తిరిగి చెల్లించే విధంగా సిఎఫ్ లు బాధ్యతగా పని చేయలన్నారు. వివో పరిధిలో సంఘాలకు ఇస్తున్న రుణాలు, చెల్లింపులు ప్రతి వాటిని రికార్డులో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ప్రతి నెల నమోదు చేసిన రికార్డ్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. సమావేశంలో ఏపిఎం అప్పుల నర్సమ్మ, సిసిలు వెంకటేశ్వరరావు, నాగమ్మ, రేణుక, కళ్యాణి సిఎఫ్ లు తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాలలో అలసత్యం తగదు : కలెక్టర్

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : జగనన్న కాలనీలో నిర్మిస్తున్న గృహనిర్మాణాలల్లో అలసత్యం ఎందుకని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లఠకర్ ప్రశ్నించారు. బుధవారం సాయంత్రం ఆయన అకస్మికంగా వాంద్రాడ, శ్రీజగన్నాథపురం సచివాలయాలను సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీజగన్నాధ పురం గ్రామంలో గృహనిర్మాణాలు జరగకపోవడాన్ని సర్పంచ్ సూక సత్యరాజును ప్రశ్నించారు. అయితే ఆయన దానికి సమాధానం ఇస్తూ నీటి సమస్య ఉన్నందున గృహాలు నిర్మించలేదని సమాధానం చెప్పారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కావ్యను కలెక్టర్ ప్రశ్నించగా అమె నీళ్ళు నమలడంతో ఈమెను సోకాజ్ నోటీస్ జారీ చేసేందుకు సంబందిత అధికారులకు సిఫార్సు చేశారు. అలాగే సచివాలయం, ఎంఎస్‌భవనం, ఆర్‌బికె నిర్మాణాలలో సుష్మకుమార్ అనే కాంట్రాక్టర్ నిర్మాణాలను అసంపూర్తిగా ఉంచేసి 1150 సిమ్మెంట్ బస్తాలను, 51 టన్నుల ఇసుకను క్షైంకర్యం చేశారని, అనంతరం ఈ భవనాలను నేను పూర్తిచేశానని సర్పంచ్ సూక సత్యరాజు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళాగా వెంటనే కలెక్టర్ స్పందిస్తూ సంబందిత కాంట్రాక్టర్ నుంచి ఇసుక, సిమ్మెంట్‌ను రికవరీ చేయాలని తహసీల్దార్ జామి ఈశ్వరమ్మకు ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వాంద్రాడ, శ్రీజగన్నాధపురం సచివాలయాలను ఆయన సందర్శించి జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. ఫణీంద్రకుమార్, మండల విద్యాశాఖాధికారి ఎల్.వి. ప్రతాప్, డీటీ మధు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ త్యాగ ఫలితమే పాఠశాల అభివృద్ధి

విశాలాంధ్ర - పొందూరు : తాడివలస ఉన్నత పాఠశాల వృత్తి నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుల త్యాగ ఫలితమే విద్య, పాఠశాల అభివృద్ధితో పాటు క్రమ శిక్షణకు రాష్ట్ర స్థాయిలో ఘన కీర్తి తెచ్చిపెట్టిందని తాడివలస ఎంపీటీసీ ప్రతినిధి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ స్థానిక సర్పంచ్ తమ్మినేని మణెములు అన్నారు. తాడివలస పాఠశాల నుండి బదిలీలైన ప్రధానోపాధ్యాయులు లఖినాన హేమనాచార్యులు, ఉపాధ్యాయులు తమ్మినేని గోవిందరావు, పైడి సరస్వతి, పైడి సునీతలను సువ్వారి గాంధీలతో పాటు సర్పంచ్ తమ్మినేని మణెమ్మలుఘనంగా సత్కరించారు. పాఠశాల ఉపా ధ్యాయులు అత్యుత్తమమైన విద్యనభ్యసించి జిల్లాకి ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనతను గుర్తు చేశారు. అందరితో కలిసి మెలసి విద్యారంగాన్ని ప్రగతి బాటలో నడిపిన ఉపాధ్యాయులను పాఠశాలకు దూరం చేసుకోవడం దురదృష్టంగా భావించారు. వీరి త్యాగ ఫలితమే పాఠశాల విద్యారంగానికి, అభివృద్ధికి సోపానాలయ్యాయని వారన్నారు. గ్రామస్తులంతా భారీగా చేరుకుని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పుష్పగుచాలతో జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించారు. ముందుగా ఆ పాఠశాల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు జగనన్న ఆణి ముత్యాలు పేరుతో నగదు పారితోషికాన్ని బహూకరించారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు బల్లకంటయ్య చేతులు మీదుగా 575 మార్కులతో టాపర్గా నిలిచిన తమ్మినేని హరీష్ కు మూడువేల రూపాయలు, 562 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన దొండపాటి రోహిణికి రెండు వేల రూపాయలు, తృతీయ స్థానంలో నిలిచిన వండాన శివ సాయి మరియు మెట్ట విజయ కిరణ్ లకు చెరొక వెయ్యి రూపాయలు నగదు ను పాఠశాలలు జరిగిన అభినంద సభలో అందజేశారు. ఇటీవల జరిగిన రిజర్వ్ బ్యాంకు క్విజ్ పోటీల విజేత లకు పాఠశాలకు చెందిన తమ్మినేని ఉదయ కిరణ్ కూన లహరిలు నిలిచారాని మండల ఎంఈఓలు పివి రామరాజు, పట్నాన రాజారావులు వెల్లడించి ప్రథమ స్థానంలో నిలిచిన తాడివలస విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ప్రైవేట్ పాఠశాలలు కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారు అయ్యాయని, సంతబొమ్మాళి జెడ్పిటిసి పాల వసంతరెడ్డి అన్నారు. గురువారం సంతబొమ్మాళి మండలం వడ్డివాడ హైస్కూల్ ఆవరణలో జగనన్న ఆణిముత్యాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన సంత బొమ్మాళి మండల జడ్పీటీసీ సభ్యులు పాల వసంత రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో మును పెన్నడు లేని విధంగా విద్యార్థులకు జగన్నన్న పెద్ద పీట వేస్తున్నారని, అలాగే విద్యారంగంలో 12 పథకాలు అమలు చేస్తున్నారని, పిల్లలను మరింత పై చదువులుకు అవసరం అయ్యేలా సబ్జెక్టు, టీచర్స్‌ని సమాకురుస్తూ ప్రతి యొక్క విద్యార్థి పై శ్రద్ధ చూపిస్తూన్నారని అన్నారు. అలాగే 2023వ సంవత్సరం గాను వడ్డివాడ స్కూల్‌లో ఉత్తమ మార్కులు సంపాదించిన విద్యార్థులకు నగదు, జగన్నన్న ఆణిముత్యాలు అవార్డ్సును, జెడ్పిటిసి పాల వసంతరెడ్డి, సంతబొమ్మాళి మండలం పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయుకులు (గోవిందరావు) చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి, మేరుగు అప్పారావు, వైస్ ఎంపీపీ ప్రతినిధి పొందల రామకృష్ణ, ఏఎంసి చైర్మన్ ప్రతినిధి పరపటి మేనకేతన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ గూట్ల మల్లేశ్వరరావు, విద్య కమిటీ చైర్మన్ లక్ష్మి నారాయణ, పల్లి గవరయ్య, పల్లి లక్షణరావు, గ్రామ మాజీ ఎంపీటీసీ పి.కామేశ్వరరావు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ఉపాద్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్సిటీలో ఇంటర్వ్యూలకు 20 మంది హాజరు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ప్లేస్మెంట్ ఆఫీసర్ బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ (బిసిడిసి) పోస్టుల కోసం గురువారం ఇంటర్వ్యూలు జరిగాయి. ప్లేస్మెంట్ ఆఫీసర్ పోస్టుకు 9 మంది బిసిడిసి పోస్టుకు, 11 మంది హాజరయ్యారు. ఇతర వర్సిటీలకు చెందిన ముగ్గురు నిపుణుల బృందం ఇంటర్వ్యూలు నిర్వహించింది.

జగనన్న సురక్షతో సేవలు పటిష్టం

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : పౌరసేవలను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈనెల 24వ తేదీనుంచి వాలంటీర్లు, గృహ సారదులు ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా విషయంపై ఆరా తేసి ఎవరికైన అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే అందే విధంగా చర్యలు తీసుకోవాలని మండల జేసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషనరావు అన్నారు. గురువారం చిట్టేవలస, దంత సచివాలయంలోగల గృహసాదరులు, వాలంటీర్లుతో జగనన్న సురక్ష శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్లు, గృహసారధులు కలిసి 24వ తేదీ నుండి ప్రతీ గడపకి వెళ్లి ఆ ఇంట్లో సంక్షేమ పథకాలు అందుతున్నాయా, ఇంట్లో చదువుకున్న పిల్లలు ఉంటే క్యాస్ట్ ఇన్‌కమ్, ఇతర సర్టిఫికెట్లు ఏవైనా కావాలనుకుంటే వాటిని మీరు తొందరగా పరిష్కరించి వాళ్ళింటికి తీసుకెళ్లి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంను ముఖ్యమంత్రి వైఎస్.జగన మోహన్‌రెడ్డి చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేయమన్నారు. కావున మనమంతా ఈ కార్యక్రమన్ని విజయ వంతం చేద్దామని వారు కోరారు. అలాగే ప్రతి ఇంటిలో ఏదైనా సమస్య ఉంటే ఒకటవ తేదీ నుండి మండల టీం మండల అధికారులు రెండు టీములుగా ఏర్పడి సచివాలయానికి వస్తారని, వచ్చి ఎవరివైన సమస్య ఉంటే సమస్యల్ని అక్కడకక్కడే పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంపతిరావు వెంకటరమణమూర్తి, శ్రీరాములు, దంత సర్పంచ్ గొండు చాందని, తదితరులు పాల్గొన్నారు.

ఏవైనా మిగిలిన సమస్యలు పరిష్కారానికే సురక్ష

విశాలాంధ్ర - హిరమండలం : అర్హులైన లబ్ధిదారులకు సీఎం జగనన్న ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు అందించి ఏవైనా మిగిలిపోయిన సమస్యలు పరిష్కారానికే ఈ సురక్ష కార్యక్రమం అని ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతి రావు, వైస్సార్సీపీ మండలఅధ్యక్షులు మీసాల రామకృష్ణ, మండల సచివాలయలు కన్వీనర్ అందవరం వెంకట్ సురేష్‌లు అన్నారు. గురువారం మండలం లోని పింద్రువాడ సచివాలయం లో జగనన్న సురక్ష అనే పథకం పై ఎంపీడీఓ బి శైలజ గృహ సారధులు, సచివాలయ కన్వీనర్‌లు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతినిధి తిరుపతి రావు మాస్టర్, మీసాల రామకృష్ణ, ఎవి సురేష్ లు మాట్లాడు చూ గ్రామ వాలంటీర్లు, గృహ సారధులు, ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి వైస్సార్సీపీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందు తున్నాయా లేదా అన్నది తెలుసు కొని ప్రతీ ఒక్కరికి పథకాలు అందించే విధంగా పాటు పడాలని కోరారు, జగనన్న సురక్ష పథకంలో భాగంగా 11 పీజు లేకుండా ఉచితంగా సేవలు అందజేయడం జరుగుతుందని అన్నారు, నేటి నుంచి జులై 23 వరకుఈ కార్య క్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తట్ల శంకర్ రావు, సర్పంచ్ మండా దండాసి, ఎం ఎల్ ఓసిహెచ్ రాజు, గడియాసుదీర్, రాంబాబు, కెశంకర్ పాల్గొన్నారు.

జిల్లాకు మంచిపేరు ప్రఖ్యాతలను తీసుకురావాలి

విశాలాంధ్ర -కోటబొమ్మాళి: శ్రీకాకుళం జిల్లా, గార మండలం, ఒప్పంటి గ్రామానికిచెందిన చల్ల కళ్యాణి ఇటీవల విడుదలయిన యుపీఎస్‌సీ ఫలితాల్లో 285 ర్యాంకు సాధించి ఐఏఎస్‌గా సెలెక్ట్ కావటంతో అమెకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో గురువారం అభినందించి, దుస్సా లువతో ఘనంగా సన్మానించారు. జిల్లాకు ఇంతటి పేరు ప్రతిష్టతను తీసుకువచ్చావని, ఇంకా మన జిల్లా పేరును దేశంలో గుర్తిండే విధంగా పని చేయాలని అమెను అభినం దించారు. కాగా అచ్చెన్నాయుడు నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో ఉన్నరని తెలుసుకున్న టీడీపీ కార్యకర్తలు, నాయకులు అయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. నందిగాం మండలానికి చెందిన టీడీపీ నాయకులతో పాటు ఎస్సీసెల్ నాయకులు, సంతబొమ్మాళి మండలం అకాశలక్కవరం, మేఘవరం గ్రామానికి చెందిన నాయకులు, నరసన్నపేట మండలం, పోలాకి మండలం కొత్తరేవు గ్రామానికి చెందిన నాయకులు, టెక్కలి మేజరు పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు అయనకు మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ విజయం కోసం ఇప్పటినుంచి గ్రామ స్థాయినుంచి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు.

ఆశ్రమానికి ఏసీ వితరణ

విశాలాంధ్ర - హిరమండలం : మండలకేంద్ర మైన హిర మండలం పెద్ద కోరాడ వీధికి సమీపంలో ని హిరమండలం 2 సచివాలయం కు ఎదురు గా ఉన్న ప్రేమ సాయి వృద్ధా శ్రమానికి గురువారం రాజాం పట్టణానికి చెందిన కెంగువ చంద్రకళ తన భర్త గోపాలరావు మాస్టారు జ్ఞాపకార్థం ఆశ్రమానికి సుమారు 45 వేల రూపాయలు విలువ చేసే ఏసీని చంద్రకళ మాతృమూర్తి గుడ్ల వరలక్ష్మి (వేద మాత) ద్వారా ఆశ్రమ కోఆర్డినేటర్ ఎస్.సాయి బాబాకు అందజేశారు. ఆశ్రమ వాసుల సౌకర్యార్థం ఏసీని వినియోగించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సభ్యులు చంటి మాస్టారు, జోషుల గోవింద శర్మ, మేనేజర్ జయరాం, ఆశ్రమ వాసులు కే.నరసింహమూర్తి, పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర - పలాస : రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఇష్టానుసారంగా రోడ్డు పనులు చేపడితే బిల్లులు చెల్లించడం కుదరదని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు రోడ్డు కాంట్రాక్టర్లుకు హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలోని పెసర పాడు, అంతరకుడ్డ కలుపుతూ మున్సిపల్ జనరల్ ఫండ్, 15 వ ఆర్థిక సహాయం నిధులతో నిర్మాణం చేపడుతున్న తారు రోడ్డు పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తారు రోడ్డు పనులు ఎంత వరకు చేపట్టారు, ఇంకా ఎంత శాతం పనులు చేయాల్సి ఉంది తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెసరపాడు గ్రామ సమీపంలో తారు రోడ్డు పనుల్లో భాగంగా పంట భూములకు వెళ్లాల్సిన సాగునీరు కాలువ పాడైందని, ఖరీఫ్ సమయంలో సాగునీరు కోసం ఇబ్బంది తప్పదని వాటిని తక్షణమే బాగుచేసి పంట భూములకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత రైతులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై చైర్మన్ స్పందిస్తూ ఖరీఫ్ నాటికి కాలువ పనులు చేపట్టి సాగునీరు అందేలా చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఆయనతో పాటు మున్సిపల్ కమిషనర్ నాగేంద్ర కుమార్, వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, కౌన్సిలర్ ప్రతినిధి దువ్వాడ రమణయ్య, కో ఆప్షన్ సభ్యులు రోణంకి శ్రీనివాసరావు, మొదలవలస మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా వైసిపి ప్రభుత్వం

విశాలాంధ్ర - పలాస : వైసీపీ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, రైతు భరోసా కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు సబ్సిడీ పై విత్తనాలు సరఫరా చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చిన్నబడాం గ్రామంలో గురువారం ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పై విత్తనాలను ఆయన రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సకాలంలో విత్తనాలు సరఫరా చేసేవారు కాదని, ఖరీఫ్ సీజన్ కు ముందే రైతులకు విత్తనాలు అందిస్తున్నామన్నారు. బ్యాంకుల ద్వారా ప్రభుత్వం వ్యవసాయ రుణాలు మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ ప్రతినిధి దువ్వాడ రమణయ్య, వ్యవసాయ ఎఓ పొలారావు, ఎఈఓ పాపారావు, మాజీ కౌన్సిలర్ సంపతిరావు ధనుంజయ, రైతులు పాల్గొన్నారు.

మూలపేటకు లోఓల్టేజ్ సమస్య పరిష్కరించరా..

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలంలో గల లఖందిడ్డి పంచాయతీ మూలపేట గ్రామంలో గత కొద్ది నెలలుగా లో ఓల్టేజి సమస్య ఉందని దీంతో విద్యుత్ పరికాలు తరుచు మరమ్మ త్తులకు గురవు తున్నాయని గతంలో స్థానిక విద్యుత్ శాఖ అధికారులు వినతి పత్రం అందిజేసినా. ఎన్నిసార్లు కార్యాలయంకు చెప్పినా ఫలితం శూన్యమని మూలపేట వికేకనందయువజన సంఘ నాయకులు, గ్రామస్థులు వాపోతున్నారు. లోఓల్టేజీ సమస్యతో రాత్రి పూట ప్యాన్లు తిరగక చాలా ఇబ్బందులు పడుతున్నామని, ముఖ్యంగా మంచినీటి బోర్లు పనిచేసిక మంచినీటికోసం చాలా ఇబ్బందులు గురవుతున్నామని, ఇప్పటికైన విద్యుత్ అధికారులు స్పందించకుంటే జిల్లా కలెక్టర్‌కు తెలియజేయటం జరుగుతుందని వారు తెలిపారు. సమస్య పరిష్కరించకుంటే ముఖ్యంగా విద్యుత్ బిల్లులు తీయనివ్వమని, బిల్లులు కూడా కట్టమని వారు హెచ్చరించారు.

చంద్రబాబు మాటలకు మోసపోతారా...! రాష్ట్ర మంత్రి డా. సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ఇటీవల చంద్రబాబు చెబుతున్న మాటలకు ప్రజలు మోసపోతారా అని రాష్ట్ర మత్స్య పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు ప్రజలను ప్రశ్నించారు. గురువారం బాతుపురం పంచాయతీ లో సర్పంచ్ బత్తినీ సృజన లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి పదవి కోల్పోయిన నాటి నుంచి చంద్రబాబు మతి చెలించి మాట్లాడుతున్నారని అన్నారు. తనకు అధికారం ఇస్తే ఇంకా ఎక్కువ సంక్షేమం అందిస్తానని కల్లబొల్లి మాటలు చెప్పుకొని తిరుగితున్న పెద్దనిషి ముఖ్యమంత్రి గా చేసిన 14 ఏళ్ల కాలంలో యూజర్ ఛార్జ్ లు పేరుతో పేదప్రజల ను కూడా వదలకుండా దోచుకున్న ఘనత టిడిపి దేనని అన్నారు. జగన్ సంక్షేమ పథకాలు అందిస్తే రాష్ట్ర ప్రభుత్వం అప్పులు పాలవుతుంది అని గగ్గోలు పెట్టే చంద్రబాబు తను అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఏవిధంగా అమలు చేస్తారని ప్రశ్నించారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలును అందిస్తున్నామని తెలిపారు. సాంకేతిక సమస్యలను పరిష్కరించి మిగతా వారికి న్యాయం చేయడానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న మని తెలిపారు. సమావేశం అనంతరం ప్రజలు నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్సీపీ కండువాలు వేసుకొని మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు దువ్వాడ మధుకేశ్వరారావు వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు పుక్కల్ల గురయ్య నాయుడు మాజీ సర్పంచ్ తామడ సరస్వతి పైల అప్పారావు వైస్ ఎంపీపీ ప్రతినిధి టి శాంతరావు సర్పంచులు సర్దు లక్ష్మీనారాయణ వడ్డీ కరుణాకర్ వి.గీతరాణి కొల్లి భాస్కర్‌రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

గొల్లగండి యువకుడు రైలు ప్రమాదంలో మృతి

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం గొల్లగండి గ్రామానికి చెందిన ఈరోతు యోగేశ్వరరావు (28) రైలు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. బుధవారం రాత్రి సోంపేట నుంచి రైలులో విశాఖపట్నం చేరేందుకు వెళ్లిన యోగేశ్వరరావు జనరల్ భోగిలో ప్రయాణిస్తూ శ్రీకాకుళం రోడ్ స్టేషన్ వద్ద కాలు జారి పట్టాలపై పడిపోవడంతో అదే రైలు కింద నలిగి శరీరం నుజ్జునుజ్జు అయ్యి మృతి చెందాడు. ఈ సమాచారం అందిన వెంటనే గ్రామంలో గల కుటుంబీకులు, బంధువులు కలిసి శ్రీకాకుళం రోడ్డు స్టేషన్‌కు చేరుకున్నారు. ఈరోతు దుర్యోధన దంపతుల కుమారుడైన యోగేశ్వరరావు డిగ్రీ వరకు చదువుకుని ఉపాధి అవకాశాలు లేక ఇప్పటి వరకు గ్రామంలోనే ఉండి ప్రైవేటు జాబులో చేరేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. శ్రీకాకుళం స్టేషన్ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మోడల్ పాఠశాలలో ఖాళీల భర్తీకి ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట ఎపి మోడల్‌స్కూల్‌లో 7,8, 9 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీకి జులై 1న ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి.చిన్నాజీవర్మ ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తరగతిలో ఎస్‌సి జనరల్ 2 సీట్లు, బిసిఎ జనరల్ ఒక సీటు, 8వ తరగతిలో ఎస్‌టి జనరల్ 1 సీటు, బిసిబి జనరల్ 1 సీటు, 9వ తరగతిలో ఎస్‌సి జనరల్ 1 సీటు, ఓసి జనరల్ 1 సీటు, ఎస్‌సి ఉమెన్ 1 సీటు ఖాళీగా ఉన్నట్లు వివరించారు. ఈనెల 28లోగా ఇందుకు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని సహలాల పుట్టుగ, కొజ్జీరియా, ఆర్.కరాపాడు, బెలగాం, గొర్లెపాడు సచివాలయ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ సరఫరాయకు అంతరాయం కలుగుతుందని ఈ ఈ ఆపరేషన్ ప్రసాదరావు(పలాస),కవిటి ఇంచార్జ్ ఏ ఈ నేతాజీ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సిలగాం ఫీడర్ లో 11 కేవి విద్యుత్ లైన్ కు అడ్డంగా ఉన్న చెట్లు తొలగించేందుకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారుడు గుర్తించి సహకరించాలని కోరారు.

ఇంద్రపుష్కరిణి పనులు పరిశీలన

విశాలాంధ్ర - అరసవల్లి : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఇంద్రపుష్కరణి పునరుద్ధరణ ప్లాన్లు రీ ఎస్టీమేట్లు పరిశీలన నిమిత్తం దేవదాయ ధర్మదాయ శాఖ కాకినాడ, విజయవాడ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టి.దుర్గేష్ కుమార్ ఆలయ ఇంద్ర పుష్కరణిని పరిశీలించారు. అనంతరం వారు దేవాలయంనకు విచ్చేసి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి శ్రీ స్వామి వారి జ్ఞాపికను ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవదాయ ధర్మదాయ శాఖ విశాఖపట్నం డిప్యూటీ ఇంజినీర్ కె. కృష్ణ, అసిస్టెంట్ ఇంజినీర్ ఎవివి శివ ప్రసాద్, శ్రీకాకుళం అసిస్టెంట్ ఇంజినీర్ టి.చందన, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటాం

విశాలాంధ్ర - కవిటి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని కాంట్రాక్టు ఉద్యోగులు జిల్లా స్థానిక సంస్థల శాసన మండ సభ్యులు నర్తు రామారావు వద్ద ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్సీ రామారావు క్యాంపు కార్యాలయం కొత్తపుట్టుగలో రామారావుకు కలిశారు. ఈ సందర్భంగా శాలువా తో సత్కరించి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగులు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులకు క్రమబద్ధీకరించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు.ఈనెల 25న కాంట్రాక్టు ఉద్యోగులు కృతజ్ఞతగా నిర్వహిస్తున్న థాంక్యూ సీఎం సార్ పేరట నిర్వహిస్తున్న కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇచ్చాపురం నియోజకవర్గం కాంటాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నవోదయకు మానసవేణి విద్యార్థులు ఇద్దరు ఎంపిక

విశాలాంధ్ర - పొందూరు : నవోదయ పాఠశాలలో 6 వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించినప్రవేశపరీక్షలో స్థానిక మానసవేణి పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలలో 5 వ తరగతి చదివిని అంబళ్ళ శ్యామాయి, గొర్లె కౌశిక్లు ఎంపికయ్యా రు. విద్యార్థులు నవోదయకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరరావు, డైరెక్టర్ ఎంఆర్‌అర్సి హెచ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యను అభ్యసించాలి

చింతపల్లి డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్

విశాలాంధ్ర - చింతపల్లి : చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పాడేరు ఐటీడీఏ పీవో వి అభిషేక్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు శ్రీనివాస పాత్రుడు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల దశ విద్యార్థులకు సూచిక అని లక్ష్యాన్ని నిర్దేశించుకుని విద్యను అభ్యసించాలని అన్నారు. ఎంచుకున్న లక్ష్యం ప్రకారం విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు లేకపోలేదు అన్నారు. చెడు సహవాసాలు, అసాంఘిక కార్యకలాపాల జోలికి పోకుండా విద్యార్థి దశను పూర్తిస్థాయిలో వినియోగించుకుని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం కళాశాలలో ఉన్న వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు అదే క్రమంలో కళాశాల ప్రాంగణానికి ప్రహరీ లేకపోవడంతో స్థలం ఆక్రమణలకు గురవుతుందని చెప్పడంతో స్థానిక తహసీల్దార్ లచ్చపాత్రుడు కు కళాశాల యొక్క స్థలం ఎంతవరకు ఉందో చూసి తక్షణమే ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు.

విద్యారంగం అభివృద్ధితో ప్రగతి

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమ చంద్రారెడ్డి

విశాలాంధ్ర - ఎచ్చర్ల : రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధితో మేధో సంపత్తిని, నైపుణ్య అభివృద్ధిని పెంపొందించుకొని ప్రగతి సాధించేలా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తున్నట్లు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె హేమచంద్రా రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో గురువారం విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగం అభివృద్ధికి పలు సంస్కరణలు తీసుకువచ్చినట్లు చెప్పారు. యువతకు సరైన మార్గ నిర్దేశం చేసి ప్రతి ఒక్కరిని ప్రయోజకులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. విద్యారంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు ఏళ్లలో 14,300 కోట్ల రూపాయలు వెచ్చించినట్లు చెప్పారు. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను, సౌకర్యాలను విద్యార్థులకు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. గ్లోబల్ సీఈఓ లను, ఐఏఎస్ ర్యాంకర్లను, శాస్త్ర సాంకేతిక నిపుణులను రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో అందించేలా కృషి జరుగుతుందని చెప్పారు. నాలుగేళ్ల డిగ్రీ ఇంటర్న్ షిప్, నైపుణ్యాభివృద్ధి కమ్యూనికేషన్స్ అభివృద్ధి, కమ్యూనిటీ డెవలప్మెంట్ ల కోసం ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేసి విద్యార్థులను భాగస్వామ్యం చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏడాదికి 3.5 లక్షల మందికి ఇంటర్న్ షిప్ ద్వారా శిక్షణకు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా ఆన్లైన్ ఆధారిత కోర్సుల ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వర్సిని విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చినట్లు చెప్పారు. సమాజానికి అన్ని విధాల విద్యార్థుల ఉపయోగపడేలా అవసరమైన కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్ రాజేంద్రప్రసాద్, వర్సిటీ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎస్ ఉదయ్ భాస్కర్, డాక్టర్ సిహెచ్ రాజశేఖర్ వర్సిటీ పాలక మండల సభ్యుడు డాక్టర్ బుడుమూరు రాజేష్ తదితరులు పాల్గొన్నారు. వర్సిటీ సోషల్ వర్క్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే శ్యామల సంకలనం చేసిన కిషోర్ బాలికలు ఎదుర్కొనే సవాళు - ఒత్తిళ్లు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు.

మత్స్యకారులను తక్షణమే ఎస్టీల్లో చేర్చాలి

- మంత్రి అప్పలరాజు వెంటనే రాజీనామా చేయాలి
- విలేకరుల సమావేవంలో ఆగ్రహం వ్యక్తం చేసిన మత్స్యకార నాయకులు

విశాలాంధ్ర-అరసవల్లి: మత్స్యకారులను తక్షణమే ఎస్టీల్లో చేర్చాలని లేకుంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ ఆర్‌సీపీ తగిన గుణపాఠం చెబుతామని మత్స్యకార నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని ఎన్‌జీవో హోంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకార సహకార సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు మైలపిల్లి నర్సింగరావు మాట్లాడుతూ ఈ నెల 14న కలెక్టరేట్ వద్ద ధర్నాకు సిద్ధమైన మత్స్యకారులను అరెస్టు చేయడం అన్యాయమని చెప్పారు. మత్స్యకారులకు ఉద్యమాలు అలవాటేనని అరెస్టులకు భయపడేది లేదని తెలిపారు. గతంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు ఎంటీసీలో మత్స్యకారులను చేరుస్తానని మాట ఇచ్చారని, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మత్స్యకారులను ఖచ్చితంగా మత్స్యకారులను ఎస్‌టీల్లో చేర్చాలని మాట ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు మాట మరిచిపోయి శాంతియుతంగా ధర్నా చేస్తున్న మత్స్యకారులను అరెస్టు చేయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లాలో 192 కిలోమీటర్ల మేర సుదీర్ఘ సముద్ర తీరం వెంబడి 104 మత్స్యకార గ్రామాలు ఉన్నాయని వీరికి తెప్పలు, వలలు సైతం అందించలేదని తెలిపారు. మంత్రి సీదిరికి రానున్న ఎన్నికల్లో మత్స్యకారులు బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు. రణస్థలం వైస్ ఎంపీపీ దుమ్ము అశోక్ మాట్లాడుతూ గతంలో మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని 76 రోజుల పాటు ధర్నాలు, నిరసనలు చేశామన్నారు. అయితే ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వైఎస్ ఆర్‌సీపీ మత్స్యకారులకు తీవ్ర అన్యాయం చేసిందని చెప్పారు. మత్స్యకార నాయకుల అరెస్టు వెనుక మంత్రి సీదిరి అప్పలరాజు హస్తం ఉందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాజీ డైరెక్టర్ మైలపల్లి త్రినాధరావు, జిల్లా మత్స్యకార ఎస్‌టీ సాధన సమితి కన్వీనర్ చీకటి శ్రీరాములు, కుందు రాజశేఖర్, మోస ఫల్గుణరావు, మాజీ సర్పంచ్ వారధి ఎర్రయ్య, చింతపల్లి సూర్యనారాయణ, న్యాయవాది మైలపిల్లి పోలీసు, కొమర కమల, సర్పంచ్ అల్లిపిల్లి రాంబాబు , మాజీ ఎంపీటీసీ కోడ తాతారావు, కొవ్వాడ మాజీ సర్పంచ్ మైలపిల్లి పోలీసు, పాపయ్య మాస్టారు, వారధి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ స్థలాలు ఖాళీ చేయాల్సిందే : అధికారులు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : స్థానిక ఆసుపత్రి రోడ్డు మార్గంలో పీర్ల పంజా స్థలంలో దుఖాణాలు ఏర్పాటు చేసుకున్న వారందరూ సోమవారం నాటికి స్థలాలు ఖాళీ చేసి అప్పగించాలని వక్ఫ్‌బోర్డు స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారి ముసాబిన్ ఇబ్రహిం స్పష్టం చేసారు. తహశిల్దార్ ఎస్.గురుప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం వ్యాపారులతో సమావేశమైయ్యారు. ఇన్నాళ్ళుగా పీర్ల పంజా స్థలాన్ని అనధికారికంగా ఆక్రమించుకుని వ్యాపారాలు సాగిస్తున్నవారు స్థలాలు ఖాళీ చేయకుంటే సోమవారం నాటికి జె.సి.బి. సహాయంతో తొలగింపులు చేపడతామని హెచ్చరించారు. దాంతో విస్తుపోయిన వ్యాపారులు ఇతరుల తగాయిదాల వల్ల తమ కుటుంభాలను రోడ్డున పడేయటం భావ్యం కాదని వాపోయారు. వక్ఫ్‌బోర్డు స్థలాలు అనధికారికంగా అక్రమించుకోవడం నేరమని, ఖళీ చేయాల్సిందే అని టాస్క్‌ఫోర్స్ అధికారి అనడంతో ఇప్పటికిప్పుడు ఖాళీ చేయడం కుదరదని, కనీసం రెండు నెలలు గడువు కావాలని, వేరే ప్రత్యామ్నాయాలు చూసుకోవాల్సి ఉందని, వక్ఫ్ స్థలంలో వ్యాపార సముదాయాల నిర్మాణాలు జరిపి అద్దెకు ఇచ్చే పక్షంలో ప్రస్తుతం ఉంటున్న వ్యాపారులకు ప్రాధాన్యత కల్పించాలని వ్యాపారులు విజ్ఞప్తి చేసారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందని ఇబ్రహిం వ్యాపారులకు తెలిపి స్థలాలు ఖాళీ చేసే ప్రక్రియను ప్రారంభించుకోవాలని సూచించారు. మున్సిపల్ కమీషనర్ ఎన్.రమేస్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వరచంద్ర ప్రసాద్, పట్టణ ఎస్సై కె.గోవిందరావు, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ఆడిటర్ సాధిక్, పీర్ల పంజా ధర్మకర్త ఎం.ఎస్. రబ్బాన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇన్నాళ్లు కొందరు ముస్లింల పై చేయి కోసం జరుగుతున్న పరిణామాలుగా భావించిన వ్యాపారులు వక్ఫ్‌బోర్డు అధికారులు ఖరాఖండిగా తేల్చి చెప్పేయడంతో ఖంగు తిని, దిగులు చెందుతున్నారు.

రక్షణ లేని జగనన్న సురక్ష..!

నిర్వాహకుల తీరుతో అధికారులు ఇబ్బంది

విశాలాంధ్ర - ఆమదాలవలస : సంక్షేమ పథకాలు సమస్యలు సత్వర పరి ష్కారానికి జగనన్న సురక్ష పథకం ఎంతో ఉప కరిస్తుందని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఏర్పాటు చేసింది. దీన్ని కొంతమంది అధికారులు నిర్లక్ష్యం కారణంగా వచ్చిన గృహసారథిలకు, వాలంటీ ర్లకు, సచివాలయ సిబ్బందికి నియోజకవర్గ అధికార ప్రతినిధులకు సమావేశంలో జరిగిన అంశాలను చర్చించేందుకు అవకాశం లేకుండా హాలు బయటే నిలిచే వలసి వచ్చింది. నిర్వాహ కుల నిర్లక్ష్యం కారణంగా అరకొర వసతి కల్పించి మిగిలిన వారికి ఇబ్బందులకు గురి చేశారు. నాలుగు మండలాలకు చెందిన ఎంపీడీవోలు ఈ కార్యక్రమన నిర్వహణకు చర్యలు చేపట్టవలసి ఉంది. అయినప్పటికీ ఒకరిపై ఒకరు మీరే చేయండి అంటూ తప్పించుకునే ప్రయత్నాలు కొనసాగించారు. కార్యక్రమం నిర్వహణ ఎవరు చేసినప్పటికీ నియోజకవర్గ స్థాయిలో ఈ ఏర్పాటు చేసే కార్యక్రమంలో అధికారులకు సమన్వయం కొరబడింది. సంయోమనంతో కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అధికారులు ఒకరంటే ఒకరు చేయాలని దాటు వేసే ప్రయత్నాలు చేసినట్లు కార్యక్రమ నిర్వహణ చూస్తే స్పష్టమైనది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే కార్యక్రమానికి దిశా నిర్దేశం చేసే పరిస్థితులలో అధికారులు, కార్యకర్తలు ఒకచోట చర్చించుకునే అవకాశం నిర్వాహకులు కల్పించకపోవడం ప్రభుత్వ కార్యక్రమాల పట్ల వీరికి ఎంత శతశుద్ధి ఉందో అవగతం అవుతుంది. గృహసారథులు సుమారు 200 మంది, వాలంటీర్లు వెయ్యి మంది, సచివాలయాలు సిబ్బంది 400, ఇతర ఉన్నతాధికారులు వందమంది, నియోజకవర్గస్థాయి వైఎస్‌ఆర్సిపి నాయకులు 50 మంది, ముఖ్యంగా నియోజకవర్గ ఎమ్మెల్యే, శాసనసభాపతి తమ్మి నేని సీతారాం పాల్గొని ఈ కార్యక్రమంలో నిర్వహణ ఎంత పేలవంగా ఉందంటే ప్రభుత్వ కార్యక్రమాల పట్ల అధికారులకు శత్రుశుద్ధి లేదని తెలుస్తుంది. రెండు వేల మంది హాజరవుతారు అనుకునే కార్యక్రమానికి 450 కుర్చీలతో మమ అనిపించిన అధికారులను, ఉన్నతాధికారులు ఏమని సెలవిస్తారో వారికే తెలియాలి.

జగనన్న సురక్ష జనం మధ్యలోనే ధ్రువ పత్రాలు : స్పీకర్ తమ్మినేని

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్రంలో అందరికీ పథకాలు అందించే విధంగాకృషి చేశాం? ఎక్కడైనా ఎవరికైనా పదకాలు అందని లబ్ధిదారులుంటేఅటువంటి వారిని గుర్తించే దశగా ఇంటింటికి వెళ్దాం పథకాలు అందని లబ్ధి దారులను గుర్తించివారికి వర్తింపజేసే దశగా అడుగులు వేద్దామనిరాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం పార్టీ కార్యకర్తలకు అధికారులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో జె.వి.ఆర్ కన్వెన్షన్‌లోగురువారం సాయంత్రం జగనన్న సురక్ష పై అవగాహన కార్య క్రమంలో పాల్గొనిపై విధంగా అన్నారు. సర్కారుని నమ్ముకున్న ప్రజలకు సేవలు మరింత దరికి చేర్చేందుకు ముఖ్యమంత్రి ఈ కార్యక్రమం ప్రారంభించారన్నారు.ఈ బృహత్తర కార్యక్రమం విజయవంతం చేయడానికి వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, సచివాలయ పరిధిలో ఎవరికి ఏ ధ్రువ పత్రాలు అవసరమనేది గుర్తించి ఆ సచివాలయ పరిధిలో కార్యక్రమాలు నిర్వాహనలో ఈ ధ్రువ పత్రాలు సంభందిత లబ్ధిదారులకు అందించాలనివెల్లడించారు. సరవేగంగా జగనన్న సురక్ష పథకాన్ని చేపట్టెందుకు అడ్డంకులు ఉన్న వాటిని తొలగించే దశగా పనిచేస్తూ 11 రకాల దుప పత్రాలు కావలసిన వారి వివరాలు తీసుకుని వెంటనే జారీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రగతి పథంలో పొంతలు తొక్కే రీతులో అధికారులు కృషి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాంబాబు, ఎంపీడీవో హరిహరరావు,ప్రత్యేక అధికారి కృష్ణారావు,మండల పార్టీ అధ్యక్షులుపప్పల రమేష్ కుమార్, జడ్పిటిసి సభ్యులు లోలుగు కాంతారావు, పొందూరు పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రవణమూర్తి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బాడాన సునీల్ కుమార్, పొందూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మి సర్పంచులు ఎంపీటీసీలు వాలంటరీస్‌అధిక సంఖ్యలో పాల్గొనారు.

దుకాణాల తనిఖీల్లో బయటపడ్డ గంజాయి

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : ఇచ్ఛాపురం మండలం, పురుషోత్తపురం చెక్ పోస్ట్ వద్ద స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోకి పట్టుబడిన గంజాయి కేసు కు సంబంధించి వివరాలను జిల్లా ఎస్పీ జీఆర్ రాధిక గురువారం వెల్లడించారు. సెబ్ పోలీసులకు రాబడిన సమాచారం మేరకు, ఇచ్ఛాపురం మండలం పురుషోత్తపురం చెక్ పోస్టు వద్ద గల రెండు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, ఇద్దరు మహిళలు నుండి అక్రమంగా విక్రయాలకు నిల్వ ఉంచిన సుమారు 13 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిందన్నారు. అనంతరం ఆ ఇద్దరు మహిళలు నివాస గృహాల్లో తనిఖీలు నిర్వహించి, అక్రమంగా నిల్వ చేసిన సుమారు 87 కిలోల గంజాయిని మరియు ఒక కిలో ఓపియంను స్వాధీనం చేసుకొని సదరు మహిళలపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సెబ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక అభినందించారు. ప్రజలు, యువత గంజాయి వంటి మత్తు వ్యసనాలకి అలవాటు పడి వారి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఎస్పీ హితవు పలికారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. అటువంటి చర్యలకు పాల్పడే వారి వివరాలను పోలీసులకి తెలియజేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.

"చింతాడ"కు న్యాయ శాస్త్రంలో పట్టా

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఉన్నత విద్యావంతునిగా గుర్తింపు తెచ్చుకున్న చింతాడ రవికుమార్ ఖాతాలో మరో ఉన్నత డిగ్రీ పట్టాను ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ద్వారా అందుకున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్‌ను పొంది, ప్రతిష్టాత్మక యూనివర్సిటీల్లో ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎంల వంటి విద్యా సంస్థల్లో ఎన్నో సెమినార్లు ఇచ్చి, దాదాపు 30 అంతర్జాతీయ జర్నల్స్ లో తన పరిశోధనలు ప్రచురితమైనాయి. తను చేపట్టిన అధ్యాపక వృత్తిలో గుర్తింపు తెచ్చుకున్నారు. సామాజిక సేవా దృక్పథంతో ప్రస్తుతం తాను ఎంచుకున్న రాజకీయ రంగంలో కూడా ప్రజలకు మరింత విస్తృత సేవలందించే ఆలోచనతో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రం లో ప్రతిష్టాత్మక డిగ్రీని సాధించటం జరిగింది. తను సాధించిన ఎల్ఎల్‌బి డిగ్రీ పట్టాను బుధవారం ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పిజివిడి ప్రసాదరెడ్డి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. న్యాయ శాస్త్రంలో పట్టా పొందిన చింతాడ రవికుమార్ ను పలువురు అభినందించారు.

విద్యుత్ చార్జీలు పెంపుదలకు నిరసనగా సంతకాల సేకరణను జయప్రదం చేయండి

వామపక్షాల పిలుపు

విశాలాంధ్ర - పలాస : పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ, విద్యుత్ చార్జీలు పెంపుదలకు నిరసనగా నేడు 23-6-2023- న శుక్రవారం కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద జరుగు సంతకాల వుసేకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వామ పక్ష పార్టీలు పిలుపు నిచ్చాయి. గురువారం స్థానిక సీపీఐ (యం యల్) న్యూ డెమోక్రసీ కార్యాలయంలో సీపీఐ, సీపీఎం, సీపీఐ (యం యల్) న్యూ డెమోక్రసీ, సీపీఐ (యం యల్) లిబరేషన్ పార్టీ నాయకులు సమావేశమై పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీకి తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై 13 వేల కోట్ల రూపాయలు విద్యుత్ భారాలు వేయడం దుర్మార్గం అని అన్నారు. సర్ చార్జీలు, ట్రూ అప్ చార్జీలు, కస్టమర్ చార్జీలు , ఇంధన ఖర్చు చార్జీలు అన్నీ ప్రజలపై మోపి, స్లాబు సిస్టంలో కూడా సవరించి ధరలు పెంచి ప్రజలనుండి బలవంతంగా లాక్కుంటున్నారని విమర్శించారు. విద్యుత్ చార్జీలు పై మరో సమరం సాగించాల్సి ఉందని అన్నారు. రేపటి సంతకాల సేకరణతో ప్రారంభమై రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించే దాకా సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆ యా పార్టీల నాయకులు చాపర వేణుగోపాల్, ఎన్ గణపతి, వంకల మాధవరావు,మద్దిల రామారావు, జుత్తు వీరాస్వామి, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 24న ఉచిత మెగా వైద్య శిబిరం

ముఖ్యఅతిథిగా హాజరుకానున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

విశాలాంధ్ర - అరసవల్లి : ఈనెల 24న జిల్లా కోర్ట్ ఆవరణలోని డిస్ట్రిక్ట్ బార్ అసోసియేషన్ నూతన భవనంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా బార్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎన్ని సూర్యారావు, పొన్నాడ రాము తెలిపారు. గురువారం బార్ అసోసియేషన్ నూతన భవనంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ బార్ అసోసియేషన్ నూతన భవనంలో ప్రాణదాత ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంతో పాటు దంత, స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మెడికవర్ హాస్పిటల్, సంజన డెంటల్ క్లినిక్ వారి సౌజన్యంలో శనివారం ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని అన్నారు. ఈ గొప్ప అవకాశాన్ని న్యాయవాదులు, కోర్టు సిబ్బంది వినియోగించు కోవాలని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎన్ని సూర్యారావు, పొన్నాడ రాము కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఇంటి గోవింద్ , కె రాంబాబు నాయుడు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.